



# తెహల్కా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం






హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 91 | మంగళవారం,12 మే, 2026 | పేజీలు : 8 | వెల : 2/-


# ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు..



## తెలంగాణకు ఏం ఇచ్చారు?

-జనగణన ఫారమ్‌లలో లోపాలు ఉన్నాయన్న పొన్నం -బీసీలను విస్మరించారని విమర్శ
-గత 12 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమని సవాల్

తెహల్కా: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన, హౌస్ హోల్డ్ సర్వే ఫారమ్‌లలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సర్వే ఫారమ్‌లో కేవలం ఎస్సీ, ఎస్టీ అనే ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని, మెజారిటీ జనాభా కలిగిన బీసీల ప్రస్తావనే లేకపోవడం వారిని విస్మరించడమేనని మండిపడ్డారు.బీసీల అభివృద్ధికి కులగణన అత్యవసరమని, కేంద్రం ఈ విషయంలో వివక్ష చూపుతోందని ఆయన విమర్శించారు. 2లో..

# విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి ఫిన్‌లాండ్ పంపించాం



అవసరమైతే మరిన్ని దేశాలకు పంపించి ఉత్తమ విద్యావిధానాలను అమలు చేస్తామని హామీ
విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకు రాగలమన్న రేవంత్ రెడ్డి
అందుకే విద్యాశాఖను తాను నిర్వహిస్తున్నట్లు వెల్లడి

తెహల్కా: విదేశాల్లో అమల్లో ఉన్న విద్యావిధానాలను అధ్యయనం చేయడానికి 25 మంది టీచర్లను ఫిన్‌లాండ్‌కు పంపించామని, అవసరమైతే మరిన్ని దేశాలకు పంపించి ఉత్తమ విద్యావిధానాలను తెలంగాణలో అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన విద్యావారోత్సవాల కార్యక్రమంలో మాట్లాడుతూ, విద్యావ్యవస్థకు సంబంధించి రూ. 1,100 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని, అందుకే విద్యాశాఖను తానే నిర్వహిస్తున్నానని అన్నారు. విద్యా వ్యవస్థలో తెలంగాణ దశాబ్దాలుగా వివక్షకు గురైందని అన్నారు. అందుకే 1969లో తెలంగాణ ఉద్యమం వచ్చిందని, నాటి నుంచి నాలుగున్నర దశాబ్దాలు పోరాడి తెలంగాణను సాధించుకున్నామని తెలిపారు.
వివరాలు 2లో..

## తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియామకం



-ఆరుగురు సభ్యులను కూడా నియమించిన ప్రభుత్వం
-సభ్యుల్లో కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేత తదితరులు
-ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

తెహల్కా: తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియమితులయ్యారు. మహిళా కమిషన్

## తమతో కలిసి రావాలన్న మోదీ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి స్పందన



- తమతో కలిసి రావాలని రేవంత్ కు చెప్పిన మోదీ
- కేంద్రంతో కలిసి పనిచేసేందుకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి
- ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిపుచ్చుకునే ధోరణి అవసరమని వ్యాఖ్య

2

## ఇప్పటి వరకు చర్యలేవి? బండి భగీరథ్ అంశంపై డీజీపీని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి




8న ఫిర్యాదు వస్తే చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్న
కేసులో సమగ్ర విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశం
కేసు వివరాలను సీఎంకు వివరించిన డీజీపీ సీవీ ఆనంద్

## మే 20 నుంచి టీఆర్ఎస్ జెండా పండుగలు




-నెల రోజుల పాటు వాడవాడలా టీఆర్ఎస్ జెండా పండుగలు
-రాజధాని నుంచి గ్రామస్థాయి వరకు జెండా పండుగ
-పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జెండా పండుగ 2

## మహబూబ్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురి మృతి



వివరాలు 2లో..

## మోదీ చేసిన ‘ఎంఎంసీ’ వ్యాఖ్యలపై వీహెచ్ ఫైర్



-ముస్లిం లీగ్ - మావోయిస్టు కాంగ్రెస్ అని వ్యాఖ్యానించిన మోదీ
-మోదీ వ్యాఖ్యలు కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీశాయన్న వీహెచ్
మోదీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్

తెహల్కా: ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ‘ఎంఎంసీ’ (ముస్లిం లీగ్ - మావోయిస్టు కాంగ్రెస్) వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. నిన్న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయగా... నేడు ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు (వీహెచ్) ఘాటుగా స్పందించారు.ప్రధాని మోదీ కాంగ్రెస్ పార్టీని మావోయిస్టులతో ముడిపెట్టడాన్ని వీహెచ్ తీవ్రంగా ఖండించారు. హింస కారణంగానే 2లో..

# బండి సంజయ్ కుమారుడిపై కేసు..



## స్పందించిన తెలంగాణ బీజేపీ చీఫ్

-బండి భగీరథ్‌పై నమోదైన కేసుతో బీజేపీకి సంబంధం లేదని స్పష్టీకరణ
-ఈ విషయం బండి సంజయ్ కుటుంబంలో జరిగిందని వ్యాఖ్య
-బండి సంజయ్ కుటుంబ ప్రమేయం ఉంటే విచారణ జరిపించాలన్న బీజేపీ చీఫ్

తెహల్కా: కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్‌పై నమోదైన కేసుతో బీజేపీకి సంబంధం లేదని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2లో..

# నన్ను రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు ప్రచారం చేస్తున్నారు

- నాపై కుట్ర జరుగుతోందంటూ బండి సంజయ్ భావోద్వేగం
- కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడంపై స్పందన
- రాజకీయంగా ఎదుర్కోలేకే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- సికింద్రాబాద్ సభలో వేదికపై కంటతడి పెట్టుకున్న బండి సంజయ్

తెహల్కా: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సభా వేదికపై తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తనపై కొందరు కుట్రలు పన్నుతున్నారని, రాజకీయంగా ఎదుర్కోలేకే తన కుటుంబంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిపై పోక్సో చట్టం 2



తెహల్కా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం
మంగళవారం ,12 మే, 2026

## తమతో కలిసి రావాలన్న మోదీ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి స్పందన

రాష్ట్ర అభివృద్ధి కోసం రాజకీయాలను పక్కన పెట్టి కేంద్రంతో కలిసి పనిచేసేందుకు తాము సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'గుజరాత్ కు ఇచ్చినంత తెలంగాణకు కూడా ఇస్తాం. మాతో కలిసిరండి' అని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపును స్వాగతిస్తూ, పార్టీల ఐడియాలజీలు వేరైనా ప్రజల సంక్షేమం కోసం 'గివ్ అండ్ టేక్' (ఇచ్చిపుచ్చుకునే) ధోరణి అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా విజన్ 2047, 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాలను చేరుకోవడానికి కేంద్రంతో కలిసి నడుస్తామని రేవంత్ చెప్పారు. ఎన్నోసార్లు కలిసినా కేంద్ర నుంచి ఆశించిన మద్దతు రాలేదని రేవంత్ అన్నారు. ప్రధాని 2 గంటల పాటు సమయం ఇస్తే తమ ప్రణాళికలను వివరిస్తామని చెప్పారు.

## ఇప్పటి వరకు చర్యలేవి?: బండి భగీరథ్ అంశంపై డీజీపీని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ నెల 8వ తేదీన ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీ సీవీ ఆనంద్‌ను ప్రశ్నించారు. ఈ కేసులో వెంటనే విచారణ చేపట్టాలని డీజీపీని ఆదేశించారు. కేసులో సమగ్ర విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో సిబ్బంది బిజీగా ఉన్నారని డీజీపీ సమాధానం చెప్పారు. కేసు వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు.బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు అంశంపై తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ స్పందించింది. సీపీ నుంచి కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి పూర్తి వివరాలు తెప్పించుకున్నారు. విచారణ కోసం ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేశారు. కాగా, తన కుమార్తెను బండి భగీరథ్ వేధిస్తున్నారంటూ 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు సెక్షన్ 11 రెడ్‌విత్ 12 ఆఫ్ పోక్సో యాక్ట్, బీఎన్ఎస్ 74, 75 సెక్షన్ల క్రింద శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. మరోవైపు, బాలికతో పాటు ఆమె తల్లిదండ్రులు డబ్బుల కోసం తనను బెదిరిస్తున్నారని శుక్రవారమే భగీరథ్ కరీంనగర్ రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదైంది.

## ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు.. తెలంగాణకు ఏం ఇచ్చారు?

తెలంగాణపై కేంద్రం చూపుతున్న వివక్షపై స్పందించాలని రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి సవాల్ విసిరారు. గత 12 ఏళ్లలో కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చిన నిధులపై సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద లేదా మరెక్కడైనా సరే బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్న కేంద్రం, తెలంగాణకు ఎన్ని నిధులు తెచ్చారో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనపై స్పందిస్తూ, "రాష్ట్రానికి ఏం ప్రాజెక్టులు ఇస్తారో చెప్పకుండా, బంగారం కొనొద్దు అని సలహాలు ఇవ్వడానికే మోదీ వచ్చారా?" అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అనేకసార్లు కేంద్ర మంత్రులను కలిసి విన్నవించినా నిధుల విడుదలపై స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాముడిని తాము కూడా పూజిస్తామని, అయితే బీజేపీలాగా ఓట్ల కోసం దేవుడిని వాడుకోమని స్పష్టం చేశారు.

## తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియామకం

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియమితులయ్యారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్, ఆరుగురు సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా కానోజు శంకరమ్మ, చిట్యాల శ్వేత, శశికళ యాదవ రెడ్డి, సదాలక్ష్మి, రాధాబాయి, ఉజ్మా షకీరాలను నియమించారు. వీరి పదవీకాలం ఐదేళ్ల పాటు ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ రాష్ట్రంలోని మహిళల హక్కులను పరిరక్షించడానికి, వారిపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులను అరికట్టడానికి ఏర్పాటు చేయబడిన చట్టబద్ధమైన సంస్థ. ఇది మహిళలకు న్యాయం చేకూర్చడం, సంక్షేమం మరియు సాధికారత కోసం పనిచేస్తుంది.

# మోదీ చేసిన 'ఎంఎంసీ' వ్యాఖ్యలపై వీహెచ్ ఫైర్

ప్రధాని నరేంద్ర మోదీ చేసిన 'ఎంఎంసీ' (ముస్లిం లీగ్ – మావోయిస్టు కాంగ్రెస్) వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. నిన్న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయగా... నేడు ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు (వీహెచ్) ఘాటుగా స్పందించారు. ప్రధాని మోదీ కాంగ్రెస్ పార్టీని మావోయిస్టులతో ముడిపెట్టడాన్ని వీహెచ్ తీవ్రంగా ఖండించారు. హింస కారణంగానే దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలను త్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు. అలాంటి చరిత్ర కలిగిన పార్టీని మావోయిస్టులతో పోల్చడం ఆ మహనీయుల త్యాగాలను అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింల పాత్రను విస్మరించి, వారిని కించపరిచేలా మాట్లాడటం ప్రధాని పదవిలో ఉన్న వ్యక్తికి తగదని హితవు పలికారు. ప్రధాని వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని వీహెచ్ తెలిపారు. మోదీ వ్యాఖ్యలు కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీశాయని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ పోలీసులు స్పందించకుంటే కోర్టును ఆశ్రయిస్తామని కూడా హెచ్చరించారు.

# విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి ఫిన్‌లాండ్ పంపించాం

విదేశాల్లో అమల్లో ఉన్న విద్యావిధానాలను అధ్యయనం చేయడానికి 25 మంది టీచర్లను ఫిన్‌లాండ్‌కు పంపించామని, అవసరమైతే మరిన్ని దేశాలకు పంపించి ఉత్తమ విద్యావిధానాలను తెలంగాణలో అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన విద్యావారోత్సవాల కార్యక్రమంలో మాట్లాడుతూ, విద్యావ్యవస్థకు సంబంధించి రూ.1,100 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని, అందుకే విద్యాశాఖను తానే నిర్వహిస్తున్నానని అన్నారు. విద్యా వ్యవస్థలో తెలంగాణ దశాబ్దాలుగా వివక్షకు గురైందని అన్నారు. అందుకే 1969లో తెలంగాణ ఉద్యమం వచ్చిందని, నాటి నుంచి నాలుగున్నర దశాబ్దాలు పోరాడి తెలంగాణను సాధించుకున్నామని తెలిపారు. అందరికీ నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. తమ ప్రభుత్వం రాగానే 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని, 60 రోజుల్లో పరీక్షలు నిర్వహించి నియమక పత్రాలు అందించినట్లు చెప్పారు. వివాదాలు లేకుండా 36 వేల మంది టీచర్లను బదిలీ చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలు ఫలితాల్లో ఎందుకు వెనుకబడి ఉన్నాయో ఆలోచించాలని అన్నారు. విద్యాశాఖకు 15 శాతం నిధులు పెంచుతామని హామీ ఇచ్చారు. తెలంగాణలో ఉత్తమ విద్యావిధానాలను అమలు చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషకహారం పెట్టనున్నట్లు చెప్పారు. మధ్యాహ్న భోజనంతో పాటు బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టామని అన్నారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని, కానీ మనం మాత్రం ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే కొనసాగిస్తున్నామని అన్నారు. టెన్ ప్లస్ టు విధానం లేకపోవడం వల్ల డ్రాపవుట్లు పెరుగుతున్నాయని వెల్లడించారు. కుల వివక్షను నిర్మూలించేందుకు తాము ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళ నిర్మాణం చేపట్టామని ముఖ్యమంత్రి తెలిపారు.

# మే 20 నుంచి టీఆర్ఎస్ జెండా పండుగలు

తమ పార్టీ భావజాలాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు నెల రోజుల పాటు వాడవాడలా జెండా పండుగలు నిర్వహించనున్నట్లు కవిత నేతృత్వంలోని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ప్రకటించింది. ఈ మేరకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా మే 20 నుండి జూన్ 20 వరకు రాష్ట్ర రాజధాని, జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి వరకు పెద్ద ఎత్తున టీఆర్ఎస్ జెండా పండుగ నిర్వహిస్తామని తెలిపింది. పార్టీ ఆవిర్భావ సభలో తెలిపిన పార్టీ విధానాలను, పాంచజన్య సిద్ధాంతాలను ప్రజలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు వివరిస్తారని వెల్లడించింది. నేడు తెలంగాణ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఎక్కడికక్కడ గళమెత్తవలసిందిగా పార్టీ నాయకులను కార్యకర్తలకు ఇప్పటికే సూచించినట్లు తెలిపింది. అందులో భాగంగా రాష్ట్రస్థాయి అంశాలతో పాటు స్థానిక సమస్యల పట్ల కూడా అక్కడి శ్రేణులు స్పందించడం, అవసరమైనచోట పోరాటానికి సిద్ధంగా ఉంటారని తెలిపింది. టీఆర్ఎస్ జెండా పండుగలో భాగంగా కార్యకర్తలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరువ కావాలని పిలుపునిచ్చింది. కలిసి వచ్చే వారిలో సమాజం పట్ల బాధ్యత, అంకితభావం కలిగిన చురుకైన కార్యకర్తలతో సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపింది. రాజకీయ చైతన్యం నిండిన ఒక బలమైన జన సమూహాన్ని ప్రజా ఉద్యమాల కోసం నిర్మిద్దామని పిలుపునిచ్చింది.

# బండి సంజయ్ కుమారుడిపై కేసు.. స్పందించిన తెలంగాణ బీజేపీ చీఫ్

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్‌పై నమోదైన కేసుతో బీజేపీకి సంబంధం లేదని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఆయన తెలిపారు. ఈ విషయం బండి సంజయ్ కుటుంబంలో జరిగిందని ఆయన తెలిపారు. బీజేపీ అంశం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసులో బండి సంజయ్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉంటే విచారణ జరిపించాలని అన్నారు. మోదీ పర్యటనకు అసాధారణ స్పందన సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగసభకు అసాధారణ స్పందన వచ్చిందని రామచందర్ రావు అన్నారు. మోదీ పర్యటనతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో స్పష్టమైన ప్రకంపనలు వచ్చాయని అన్నారు. ఈ సభ విజయవంతం కావడానికి నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేశారని అన్నారు. వైద్యులు, నర్సులు, న్యాయవాదులు, యువత, మహిళలు, వివిధ రంగాల నిపుణులు, హైదరాబాద్ నలుమూలల నుంచి బీజేపీ కార్యకర్తలతో కలిసి ఈ సభలో అపారమైన ఉత్సాహంతో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన అశేష జనసమూహం, అక్కడ వెల్లివిరిసిన ఉత్సాహం, మోదీ నాయకత్వంపై, అలాగే 'వికసిత తెలంగాణ – వికసిత భారతదేశం' అనే దార్శనికతపై ప్రజలలో పెరుగుతున్న అచంచలమైన విశ్వాసానికి సజీవ నిదర్శనంగా నిలిచిందని రామచందర్ రావు అన్నారు.

## నన్ను రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు ప్రచారం చేస్తున్నారు

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సభా వేదికపై తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తనపై కొందరు కుట్రలు పన్నుతున్నారని, రాజకీయంగా ఎదుర్కోలేకే తన కుటుంబంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. వివరాల్లోకి వెళ్తే, బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. 17 ఏళ్ల బాలికను వేధించారంటూ ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన బండి సంజయ్.. ఈ విషయంపై స్పందిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రధాని మోదీ సభకు ముందు తన ప్రతిష్టను దెబ్బతీసేందుకే ఈ 'పొలిటికల్ హిట్ జాబ్' జరిగిందని అన్నారు. ఒక బీసీ నాయకుడిగా తాను ఎదగడాన్ని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని వ్యాఖ్యానించారు.

# మహబూబ్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

మహబూబ్‌నగర్ జిల్లాలో గత రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మహబూబ్‌నగర్ బైపాస్ రోడ్డులోని పాలకొండ జంక్షన్ వద్ద ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, ఆదివారం రాత్రి పాలకొండ కూడలి వద్ద యూ-టర్న్ తీసుకుంటున్న ఒక కారును అతివేగంగా వస్తున్న స్పోర్ట్స్ బైక్ బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు బైక్‌పై ఉన్న ఇద్దరు, కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారులోని మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. బైక్ అతివేగమే ప్రమాదానికి ప్రాథమిక కారణమని భావిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. క్రేన్ సహాయంతో ప్రమాదానికి గురైన వాహనాలను తొలగించి, ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లు, ఘటనా స్థలంలో లభించిన ఆధారాల సహాయంతో మృతుల పూర్తి వివరాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

# రేవంత్ రెడ్డిని తనతో కలవమని మోదీ వ్యాఖ్య..

తెహల్కా : మీరు అనుకున్నది సాధించాలంటే తనతో కలవాలని ప్రధాని నరేంద్రమోదీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అనడాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తప్పుబట్టారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశంలో ఇతర రాజకీయ పార్టీలు ఉండకూడదనే లక్ష్యంతో మోదీ పనిచేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవిష్యత్తు కోసం తమకు సహకరించాలని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని అన్నారు. కానీ ప్రధాని మాత్రం తనతో కలిస్తే మీరు అనుకున్నది సాధిస్తారని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అనడం సరికాదని అన్నారు. దేశంలో ప్రతిపక్షాలకు బలమైన నాయకులు ఉండవద్దని ఆయన కోరుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందా అని దుయ్యబట్టారు. ఆయన అన్ని రాష్ట్రాలకు ప్రధానమంత్రే అని వ్యాఖ్యానించారు. ఫెడరల్ సిస్టంలో అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని అన్నారు. గత రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ, కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి అడుగుతున్నారని తెలిపారు. మోదీ గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు తమకు సహకరించాలని ఎలాగైతే మన్మోహన్ సింగ్‌ను కోరారో, ఇప్పుడు రేవంత్ రెడ్డి అలాగే కోరారని తెలిపారు. మన్మోహన్ హయాంలో ఇచ్చినట్లు ఇస్తే ఇప్పుడు వచ్చే దాంట్లో సగం కూడా రావని ప్రధాని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఎన్నో జాతీయ సంస్థలు ఏర్పడ్డాయని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. పశ్చిమ బెంగాల్‌లా తెలంగాణను కైవసం చేసుకుందామని మోదీ భావిస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల యాదయ్య మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో బీజేపీ ఎలా గెలిచిందో దేశమంతా చూసిందని అన్నారు. తెలంగాణలో బీజేపీ పప్పులు ఉడకవని, మళ్లీ గెలిచేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. రేవంత్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి వచ్చినా కాంగ్రెస్ పార్టీకి పోటీ కాదని అన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్ర వేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:

యాదగిరిగుట్ట పట్టణంలోని నాల్గ వ వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వవిప్,ఆలే రు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన దుబాకి స్వప్న కుటుంబ సభ్యుల ను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆప్యాయంగా అభినందించి, పట్టు బట్టలు అందజేసి శు భాకాం క్షలు తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపడుతున్న ఇం దిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హు లైన కుటుంబాలకు శాశ్వత నివా స సౌకర్యం కల్పించడం జరుగు తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు,నాయకులు,కార్యకర్తలు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కూనపురి రాములు 12వ వర్ధంతి.



యాదాద్రి భువనగిరి. న్యూస్:

దాసిరెడ్డి గూడెంగ్రామంలో వలిగొం డ మార్కెట్ మాజీ చైర్మన్ కూనపు రి కవిత ఆధ్వర్యంలో స్వర్గీయ కూ నపురి రాములు స్తూపం వద్దనివా ళులు అర్పించి 12వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార సం ఘం చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి సర్పంచ్ రాపోలు గోపి,ఎం తుర్క పల్లి మాజీ ఎంపీటీసీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మ ల వెంకట్ రెడ్డి,మాజీ అధ్యక్షులు దేగల పాండు,మాజీ సర్పంచ్ కొ మురెల్లి సంజీవరెడ్డి,పట్టణ అధ్య క్షులు ఎండి అప్రోజ్,వార్డ్ నెంబర్ బలుగూరి నరేష్ రెడ్డి,మండల సో షల్ మీడియా అధ్యక్షులు కూచి మల్ల సుధాకర్,పోలేపాక సత్యనా రాయణ,ఎండి అజ్జు,పల్లె శ్రీశైలం. కేవైసీ అధ్యక్షులు గుండె వెంకటేష్, ఒట్టే జానయ్య,రాజ్యాధికార పార్టీ మహిళా అధ్యక్షురాలు పటేల్ వన జ,పుట్ట వీరేష్,సురేష్,పనుమటి దామోదర్ అభిమానులు నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన30 వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ వీఎ లయిక్ అహ్మద్.

యాదాద్రి భువనగిరి తేహెల్కా న్యూస్:



బదిలీపై భువనగిరి పట్టణానికి నూతనంగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ ని ఈ రోజు మర్యాద పూర్వకంగా శాలువాతో సత్క రించి కలిసిన 30వ వార్డ్ మున్సిప ల్ కౌన్సిలర్ వీ.ఎ.లయిక్ అహ్మద్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం

ఎల్.బీ.నగర్,మే 11,తేహేల్కాన్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్



తెలంగాణ ఎక్సైజ్ చట్టం కేసు వివరాలు ఏమనగా, తేదీ 11.05.2026 తెల్లవారుజామున, ఎల్.బీ.నగర్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ మార్కెట్ లైన్ పక్కన అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. పై సమాచారాన్ని అందుకున్న ఎల్.బీ.నగర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా,నీలం నాగలక్ష్మి, వయస్సు 35 సంవత్సరాలు, నివాసం: ఎన్.టి.ఆర్ నగర్, ఎల్.బీ.నగర్, ఆమె ఎలాంటి చెల్లుబాటు అయ్యే అనుమతి లేకుండా సాధారణ ప్రజలకు అక్రమంగా మద్యం బాటిళ్లు విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు గుర్తించారు.తదుపరి, వివిధ కంపెనీలకు చెందిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన మద్యం మొత్తం సుమారు 109 లీటర్లు. ఉన్నాయని తెలిపారు.

# బండి సంజయ్ బిజెపికి రాజీనామా చేయాలి

-బండి సంజయ్ కుటుంబంపై పోక్సో కేసు
- బీజేపీ మౌనం ఎందుకు?
- న్యాయం కోసం డిమాండ్: బండి సంజయ్ రాజీనామా చేయాలి
-మహిళల భద్రతపై బీజేపీ నిజమైన వైఖరి ఎక్కడ?

(జనగామ మే 11 తేహల్కా న్యూస్ జనగామ ప్రతినిధి)

జనగామ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పే బీజేపీ నాయకులు... కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బండి భగీరత పై వచ్చిన తీవ్రమైన ఆరోపణల విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ ప్రశ్నించారు. ఒక మైనర్



బాలికను స్నేహం పేరుతో పలుమార్లు ఫామ్ హౌస్‌కు రప్పించి, కూల్‌డ్రింక్స్‌లో మత్తు పదార్థాలు కలిపి అత్యాచారానికి పాల్పడ్డాడనే ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని ఆమె పేర్కొన్నారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా మహిళా సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ బీజేపీ నాయకులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. హిందూ సంస్కృతి, మహిళల గౌరవం గురించి మాట్లాడే బీజేపీ నాయకులు... ఇక్కడ ఒక హిందూ మైనర్ బాలికకు అన్యాయం జరిగిందనే ఆరోపణలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. “కంచే చేను మేసిన” చందంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న వ్యక్తి కుమారుడిపై ఇలాంటి ఆరోపణలు రావడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటనపై నిష్పక్షపాత, పారదర్శక విచారణ జరగాలంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. అలాగే బండి సంజయ్‌కు నిజంగా నీతి, నిజాయితీ ఉంటే కేసు విచారణ పూర్తయ్యే వరకు ఎంపీ, మంత్రి పదవులకు రాజీనామా చేసి విచారణకు సహకరించాలని కోరారు. దేశం కోసం, ధర్మం కోసం రాజకీయాలు చేస్తున్నామని చెప్పుకునే బీజేపీ... ఇప్పుడు అదే ధర్మాన్ని ఆచరణలో నిరూపించుకోవాల్సిన సమయం వచ్చిందని ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ పేర్కొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో బహుజన రాజ్యం

-త్యాగధనులు కలలుకన్న రాజ్యం కోసం ఐక్యమవుధాం
-టి ఆర్ పి పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజక్క

పీడిత ప్రజల విముక్తి కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసి తెలంగాణలో బహుజన రాజ్యం స్థాపించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెంలో మాజీ మావోయిస్టు నేత కామ్రేడ్ రాములు 12 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని రాములు, సాంబశివుడు స్థూపాల వద్ద పూలు సమర్పించి, అమరవీరులకు జోహార్లు అర్పించి పటేల్ వనజ మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశంలోని పీడిత ప్రజల విముక్తి కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలను కొనసాగించి వారి స్ఫూర్తితో బహుజన రాజ్య స్థాపన కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని అన్నారు. ఒకే కుటుంబానికి చెందిన సాంబశివుడు, రాములు ఇద్దరు వీరులు పీడిత ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేశారని అన్నారు. ఉద్యమకారులను జన జీవన స్రవంతిలో కలవాలని పిలుపునిస్తున్న పాలకులు జనంలో కలిసిన ఉద్యమకారులను ఎన్నో వేధింపులకు గురిచేయడమే



కాకుండా నయీం లాంటి నరహంతకులతో బెల్లి లలిత, సాంబశివుడు, రాములు లాంటి ఎంతోమది ఉద్యమకారులను చంపించారని అన్నారు. అలాంటి అమరుల స్ఫూర్తితో తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన కోసం కృషి చేయాలని అన్నారు. మెజార్టీ ప్రజలైన బహుజనులు ఆధిపత్య దోపిడీ కులాల పాలనలో స్వాభిమానం లేకుండా దోపిడీకి గురవుతున్నారని అన్నారు. దోపిడీ కులాల పాలన నుండి విముక్తి కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీని ఏర్పాటు చేసిన తీన్మార్ మల్లన్న పార్టీలో ప్రజా ఉద్యమకారులు, బహుజన ఉద్యమకారులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున చేరి రాష్ట్రంలో నీతి పాలనను నిర్మితం చేయాలని పిలుపునిచ్చారు. ఇంతకాలం త్యాగాలు బహుజన ప్రజలవి భోగాలు బ్రాహ్మణీయ దోపిడి కులాలవి అయ్యాయని తీన్మార్ మల్లన్న నాయకత్వంతో ఆ స్థితిని తిప్పికొట్టి మెజార్టీ ప్రజలకు రాజ్యాధికారం అప్పగించాలని, ఇప్పటి వరకు అసెంబ్లీ చూడని వాళ్లను అసెంబ్లీకి పంపడమే లక్ష్యంగా మల్లన్న ముందుకు



సాగుతున్నాడని, మల్లన్న నాయకత్వంలో బహుజన ప్రజలు పెద్ద ఎత్తున చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టి ఆర్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వట్టే జానయ్య మాట్లాడుతూ సాంబశివుడు, రాములు త్యాగాలు మరువలేనివని, వారి త్యాగాల స్ఫూర్తితో గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యం చేసి రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాలను నిర్మితం చేసి పేద ప్రజల రాజ్యాన్ని స్థాపించి దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కునపురి రాములు సహచరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత, కుమారుడు క్రాంతి, సాంబశివుడు కూతురు కావ్య, టి ఆర్ పి రాష్ట్ర నాయకులు గిరగాని బిక్షపతి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, న్యాయవాదులు జన్ను పద్మ, కర్రు పావని, ఉద్యమ సహచరులు శ్రీశైలం, శంకరన్న, రాసాల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

## భువనగిరిలో సమ్మర్ క్యాంప్ ప్రా రంభించిన చైర్మన్ శ్రీవాణి రవి కుమార్

యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్::

భువనగిరిలోని పీఎం శ్రీ ప్రభుత్వ హైస్కూల్ గంజ్ లో సోమవారం సమ్మర్ క్యాంప్‌ను భువనగిరి పట్ట ణ మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ ప్రారంభిం చారు. 6 నుండి 10వ తరగతి విద్యార్థుల కోసం ఉదయం 8 నుండి మధ్యా హ్నం12 గంటల వరకు ఈ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీవాణి రవికుమార్‌ను పాఠ శాల సిబ్బంది శాలువాతో ఘనం గా సన్మానించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు వృథా చేసుకోకుండా సమ్మర్ క్యాం ప్‌లో కొత్త



నైపుణ్యాలు నేర్చుకో వాలి. చదువుతో పాటు ఆటలు, పాటలు,కళలపై ఆసక్తి పెంచుకో వాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాం టి కార్యక్రమాలు విద్యార్థుల సర్వ తోముఖాభివృద్ధికి దోహదపడతా యి. మున్సిపల్ తరఫున పాఠశా లకు పూర్తి సహకారం అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్,స్థానిక కౌ న్సిలర్ సరిగడ రాజ్యలక్ష్మి అమర్, ప్రిన్సిపల్ ధనుంజయ్,విద్యా కమి టీ చైర్మన్ స్వప్న రెడ్డి,పాఠశాల ప్ర ధానోపా ధ్యాయులు, ఉపాధ్యా యులు,స్థానిక నాయకులు,తల్లి దండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా ప్రారంభమైన విద్యావారో త్సవాలలో పాల్గొన్న బీర్ల ఐలయ్య





యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అవ సరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యా వారోత్సవాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈరోజు ఘనం గా ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈరోజు అనేక పాఠశాలలలో నూ తన తరగతి గదులు,టాయిలెట్లు, వంటగదులు మొదలగు ప్రారంభో త్సవాలు,శంకుస్థాపనలు,విద్యార్థు లకు వేసవి శిబిరాలు ప్రారంభం ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా పీఎం జడ్పీహెచ్ఎస్ రాజాపేటపాఠశాలలో ప్రభు త్వవిప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య చే అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్ ప్రారంభించ డం జరిగినది. ఇందులో అతిథులుగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,జిల్లా విద్యా ధికారి సత్యనారాయణ,విద్యాశా ఖ మౌలిక వసతులు ఇంజనీరింగ్ విభాగము డి.ఈ.శివ కుమార్,రా జాపేట మండల విద్యాధికారి శ్రీ చందా రమేష్ పాల్గొన్నారు. జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలిక ల విద్యాలయాలలో, కేజీబీవీ వలి గొండ, తుర్కపల్లి, బొమ్మలరామా రం, పోచంపల్లి,భువనగిరి మండ లాలలో నాబార్డ్ ద్వారా మంజూ రు చేయబడిన అనేక అభివృద్ధి పనులు ఆయా గ్రామాల సర్పంచు లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న బాలురు బాలికల టాయిలెట్లు మూత్రశాలలు మరియు వంట గదిలో అనేక పాఠశాలలలో పను లు ప్రారంభించడం జరిగినది. భువనగిరి మండలం ఆకుతోట బావి తండా నందు మండలవిద్యా ధికారి నాగవర్ధన్ రెడ్డి,జిల్లా ప్లానిం గ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్ గ్రామ సర్పంచ్,ఉపాధ్యా

# స్వయం ఆధారిత జీవనం

**-సరూర్‌నగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సహాయక పరికరాలను అందజేసిన -- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.**

ఎల్.బి.నగర్,మే11,తేహేల్కాన్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా పరిధిలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల (సి డబ్ల్యూ ఎస్ ఎన్) కోసం నిర్వహించిన అలిటంకో ఎయిడ్స్ మరియు అప్లియన్సెస్ డిస్ట్రిబ్యూషన్ క్యాంప్ కార్యక్రమం ఈ రోజు సరూర్‌నగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలు, సహాయక పరికరాలను అందజేశారు.వారి విద్యాభివృద్ధి,స్వయం ఆధారిత జీవనం మరియు సాధారణ జీవన విధానంలో మరింత సౌలభ్యం కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని తెలిపారు.సమగ్ర శిక్ష తెలంగాణ ద్వారా వారికి అవసరమైన సేవలు, విద్యా సహాయం మరియు ఉపకరణాలు అందించేందుకు ప్రభుత్వం మరింత కృషి చేయాలన్నారు.అనంతరం పలువురు చిన్నారులకు సహాయక పరికరాలను స్వయంగా అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## కొత్తగూడ ఎక్స్ రోడ్‌లో స్మార్ట్ 5 జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే11 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని కొత్తగూడ ఎక్స్ రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన “స్మార్ట్ 5 ఫిట్‌నెస్ జిమ్”ను ఘనంగా ప్రారంభించారు. మండల ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా అత్యాధునిక సదుపాయాలతో జిమ్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలు, పురుషులు ఇద్దరూ వినియోగించుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు, అనుభవజ్ఞులైన జిమ్ ట్రైనర్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అదనంగా కార్డియో విభాగం సౌకర్యం కూడా కల్పించినట్లు తెలిపారు. జిమ్ యజమానులు దొడ్డ కీర్తి కుమార్ రెడ్డి,కుమ్మరి నరేష్,చిన్నారెడ్డి పాండు,జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహేశ్వరం మాజీ మంత్రి,ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జిమ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల్ అధ్యక్షుడు మన్నె జయేందర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్,సీనియర్ నాయకులు కాకి దశరథ్, కాసుల రామకృష్ణ రెడ్డి,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, మాజీ డైరెక్టర్లు సామ ప్రకాష్ రెడ్డి, దేవీలాల్ నాయక్,డైరెక్టర్లు పొట్టి ఆనంద్,సర్పంచ్ కృష్ణ,సురసాని శేఖర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు ఇందిరా దేవేందర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ సురేష్, మహమ్మద్ ఆలి,సామ మహేందర్ రెడ్డి, అఖిల్ కుమార్,నరేందర్,రాజు,ముఖిం తదితరులు పాల్గొన్నారు.

## జెన్‌కో కార్యాలయాన్ని సందర్శించిన బీసీ కమిషన్

తెహల్కా, హైదరాబాద్:





తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థల నియమాకాలలో రిజర్వేషన్ల అమలుపై బీసీ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కమిషన్ ఎస్పీడీసీఎల్ , ఎన్పీడీసీఎల్, ట్రాన్స్‌కో సంస్థల కార్యాలయాలను సందర్శించి విచారణ చేపట్టింది. కాగా సోమవారం కమిషన్ జెన్‌కో కార్యాలయాన్ని సందర్శించి విచారణ చేపట్టింది. 2014 నుండి నేటివరకు జరిగిన నియమాకాలలో అవలంబిస్తున్న పద్ధతులు, బీసీలకు జరుగుతున్న అన్యాయాలను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఓసీ కటాఫ్ మార్కుల కంటే ఎక్కువ మార్కులు వచ్చి రిజర్వేషన్ కేటగిరిలో నియమించబడ్డ అభ్యర్థుల వివరాల గురించి కమిషన్ ఆరాతీసింది. దీనికి సంబంధించిన వివరాలను కమిషన్‌కు సమర్పించవలసిందిగా సీఎండీ ఎస్. హరిష్ ను కమిషన్ కోరింది. అలాగే బీసీ ఉద్యోగులకు సంబంధించిన పలు ఇతర అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ, సంస్థ యాజమాన్యం ఉద్యోగులు సామరస్యపూర్వకంగా సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. సమావేశంలో చర్చించిన వివిధ అంశాలపై నివేదికను సమర్పించవలసిందిగా సీఎండీ చైర్మన్ కోరారు. ఈ సమావేశంలో బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి , సభ్య కార్యదర్శి బి. బాల మాయ దేవి, కమిషన్ అధికారులు అలాగే జెన్‌కో సీఎండీ . ఎస్. హరిష్, ఇతర ఉన్నత అధికారులు, తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె. కుమారస్వామి, వెంకన్నగౌడ్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడానికి పరిశ్రమలశాఖ అధికారులు కృషి చేయాలి

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

తెహల్కా, హైదరాబాద్:



తెలంగాణ రైజింగ్ -2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడానికి పరిశ్రమలశాఖ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పరిశ్రమలశాఖ అధికారులతో, ప్రాజెక్ట్ కన్సల్టెంట్లతో సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలశాఖపై ఆయన సమీక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి వివిధ రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఆస్తకి చూపుతున్నారని, ఆ దిశలో పరిశ్రమలశాఖ అధికార యంత్రాంగం సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని, తగు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొని పారిశ్రామికవేత్తలతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎంఓయూలతోపాటు పెట్టుబడిదారులకు అవసరమైన ఇతర మౌలిక వసతులను సమకూర్చాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలతోపాటు ఆయా రంగాలలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను కూడా పెట్టుబడుదారులకు తెలియపరిచి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాలని సీఎస్ తెలిపారు. భారీ పెట్టుబడులతో పాటు స్థానిక యువతకు అధిక స్థాయిలో ఉద్యోగావకాశాలు లభించే అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఫార్మా రంగం, చేనేత ఉత్పత్తులు, టెక్స్ టైల్ పార్కులు, ఐటీ పరిశ్రమలు, డేటా సెంటర్లు, డ్రైపోర్టులు సంబంధిత రంగాల్లో పారిశ్రామికవేత్తలు భారీగా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నారని, తెలంగాణ రైజింగ్ -2047 విజన్ కు వారు ఆకర్షితులవుతున్నందున అధికార యంత్రాంగం కూడా తగు కార్యాచరణ ప్రణాళికతో వారిని ప్రోత్సహించాలన్నారు. అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ తదితర ఐటి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నారని అధికారులు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగం, డెయిరీ ఉత్పత్తుల రంగంలో కూడా పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాలలో పెట్టుబడులతో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని అధికారులు అన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమలశాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## పహాడీషరీఫ్ పీఎస్‌లో పోక్సో కేసు నిందితుడికి 5 ఏళ్ల జైలు శిక్ష

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే11 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



హైదరాబాద్ నగరంలోని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి కోర్టు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది.పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.317/2025గా, ౹ూజుూ ూఖ్ సెక్షన్ 9(అ) తీ/ష 10 కింద నమోదైన ఈ కేసులో యంజాల శివ అలియాస్ శివ (40),వృత్తి మేస్త్రీ,జల్పల్లి గ్రామం,బాలాపూర్ మండలానికి చెందిన వ్యక్తిని నిందితుడిగా గుర్తించారు.ఈ కేసును రంగా రెడ్డి జిల్లా ఎల్‌బీనగర్‌లోని అత్యాచారం మరియు పోక్సో కేసుల వేగవంతమైన విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు విచారించి నిందితుడిని దోషిగా తేల్చింది.కోర్టు నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించింది.అలాగే బాధితురాలికి రూ.1,00,000 పరిహారం అందజేయాలని ఆదేశించింది.ఈ కేసులో దర్యాప్తు అధికారిగా పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి.లక్ష్మయ్య వ్యవహరించగా,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.సత్యనారాయణ కోర్టులో వాదనలు వినిపించారు.కేసు విచారణలో సీడీఓలు, సమన్ల అధికారి, లైజన్ అధికారులతో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**-ప్రతిజ్ఞ, కిట్ల పంపిణీ కార్యక్రమానికి గవర్నర్ శివప్రతాప్ శుక్లాను -ఆహ్వానించినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



తెహల్కా, హైదరాబాద్:

జూన్, 12వ తేదీన పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా పొగాకు, మద్యం, డ్రగ్స్ కు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించనున్నట్లు గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు కిట్లు అందజేస్తామని గవర్నర్‌కు వివరించారు. ప్రతిజ్ఞ, కిట్ల పంపిణీ కార్యక్రమానికి గవర్నర్ శివప్రతాప్ శుక్లాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. కిట్లలో యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, క్రీడా దుస్తులు, విద్యార్థులకు అవసరమైన ఇతర సామగ్రి ఉంటాయని గవర్నర్‌కు సీఎం వివరించారు. విద్యా సంస్థలను సురక్షితం, డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యాజమాన్యాల సమష్టి బాధ్యతపై అవగాహన కల్పించడం కార్యక్రమం ప్రధాన లక్ష్యమని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.



# మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

తెహల్కా, హైదరాబాద్:

భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా ఎన్నికల అధికారులు ( డీఈఓస్) ఎన్నికల నమోదు అధికారులు ( ఈఆర్ఓస్ )తో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, సోమవారం హైదరాబాద్‌లోని సీఈఓ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా (సర్ ) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ ) త్వరలో ప్రకటించనున్నందున, మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి ఈ నెలాఖరు వరకు 90 శాతం పురోగతి సాధించాలని కలెక్టర్లు, డీఈఓఎస్ లను ఆయన ఆదేశించారు. మ్యాపింగ్ కార్యక్రమానికి సహకరించేందుకు వివిధ రెసిడెన్షియల్ అసోసియేషన్లు , గేటెడ్ కమ్యూనిటీలను కలుపుకోవాలని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులందరూ సంబంధిత బీఎల్‌ఓలను సంప్రదించి స్వచ్ఛందంగా మ్యాపింగ్ చేయించుకోవాలని సీఈఓ కోరారు. (బీఎల్‌ఓల)




సంప్రదింపు వివరాలు తెలంగాణ సీఈఓ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.) శ్రీఓటర్లకు మ్యాపింగ్‌లో సహాయం అందించేందుకు డీఈఓఎస్ ఈఆర్ఓఎస్ , సూపర్వైజర్ స్థాయి అధికారులు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా, స్వయం సహాయక సంఘాలు, రేషన్ షాప్ డీలర్లు, ఉద్యోగ సంఘాలను కూడా ఈ మ్యాపింగ్ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని కోరారు. మరణించిన, వలస వెళ్లిన, శాశ్వతంగా చిరునామా మార్చుకున్న ఓటర్ల వివరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, విధి విధానాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే తమ నియోజకవర్గాలలోని వీవీఐపీ, వీఐపీ ఓటర్ల మ్యాపింగ్‌ను కూడా చేపట్టాలని సూచించారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో ఈఆర్ఓలు సమావేశాలు నిర్వహించి, సర్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షించేలా కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓ ఆదేశించారు. అనధికార వ్యక్తులతో ఎటువంటి సమాచారం లేదా ఓటీపీలను పంచుకోవద్దని బీఎల్ ఓలకు సీఈఓ హెచ్చరించారు. అలాంటి చర్యలకు పాల్పడిన బీఎల్‌ఓలపై రిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇళ్లను లేదా ఓటర్లను గుర్తించడంలో మాత్రమే బీఎల్‌ఏ ల సహాయం తీసుకోవాలని ఆయన చెప్పారు. తప్పుగా జరిగిన మ్యాపింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టి, వాటిని తక్షణమే సరిచేయాలని ఆయన ఆదేశించారు. అలాగే సర్ ప్రక్రియపై జిల్లా స్థాయిలో ముద్రిత, ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్లను కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, డిప్యూటీ సీఈఓ నోడల్ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్, సాంకేతిక సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## యావన్ హత్య కేసులో కీలక విషయాలు వెల్లడించిన సికింద్రాబాద్ డీసీపీ రక్షితా మూర్తి

తెహల్కా, హైదరాబాద్:

సికింద్రాబాద్ చిలకలగూడ ప్రాంతంలో రెండు రోజుల క్రితం యావన్ అనే యువకుడు హత్యకు గురైన సంగతి తెలిసిందే. యావన్ తన స్నేహితులతో కలిసి చిలకలగూడలో ఓ ఇంట్లో క్రికెట్ మ్యాచ్ చూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ఇంట్లోకి చొరబడి కత్తులతో దాడి చేశారు. తల, గొంతు, శరీరభాగాల్లో తీవ్రమైన కత్తిపోట్లు కావడంతో యావన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తాజాగా యావన్ హత్యకు సంబంధించిన వివరాలను సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితా మూర్తి వెల్లడించారు. ఈనెల 7వ తేదీన చిలకలగూడ పీఎస్ ప్రాంతంలో జరిగిన యావన్ హత్య కేసులో 10 మంది నిందితులను అరెస్ట్ చేశాము. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టాం. కేసు విచారణ కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేశాం. ఈ కేసులో సాయి కిరణ్ మొదటి నిందితుడు. అతడే యావన్ హత్యకు ప్లాన్ చేశాడు. అరెస్టైన వారిలో యువతి తండ్రి నరసింహ యాదవ్, బాబాయ్‌లు మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్ ఉన్నారు. వీరితో పాటు అమ్మాయి బ్రదర్ పరమేష్ , అలానే ఓ మైనర్ కూడా ఉన్నాడు' అని డీసీపీ రక్షితా మూర్తి తెలిపారు. పక్కా ప్లాన్ చేసి.. యావన్‌ను హత్య చేశారు. హత్యకు నాలుగు రోజుల ముందు నుంచే యావన్‌ను చంపేందుకు ప్లాన్ చేశారు. మేడిబావి ప్రాంతానికి వస్తే




యావన్‌ను హత్య చేయడానికి ప్లాన్ చేసుకున్నారు. 7వ తేదీన యావన్ తన స్నేహితుడైన సుబ్బు ఇంటికి వద్దకు వచ్చాడు. అదే సమయంలో గ్యాంగ్ వచ్చి యావన్‌తో గొడవ పడ్డారు. ఆ సమయంలో ఒకరు కత్తితో యావన్‌ను పొడిచారు. అనంతరం మిగిలిన నిందితులు కూడా యావన్‌ను కత్తితో పొడిచారు. తీవ్రంగా గాయపడి యావన్‌ను స్నేహితులు గాంధీ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు చెప్పారు' అని డీసీపీ వెల్లడించారు. యావన్‌కు ఒక యువతితో స్కూల్ డేస్ నుంచి పరిచయం ఉంది. గత రెండేళ్లుగా ఇద్దరు ప్రేమలో ఉన్నారు. వారి ప్రేమ విషయం యువతి తల్లిదండ్రులకు నచ్చలేదు. దీంతో అతన్ని హెచ్చరించారు. అయినా యావన్ అలానే అమ్మాయితో ప్రేమ కొనసాగించాడు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు ద్విచక్ర వాహనం మొబైల్ ఫోన్లు సీజ్ చేశాం. నిందితులకు డ్రగ్స్ టెస్టులు నిర్వహించాం. అందులో రాహుల్, శివలకు గంజాయి పాజిటివ్ వచ్చింది' అని డీసీపీ రక్షితా మూర్తి తెలిపారు.

# నేడు నర్సింగ్ ఆఫీసర్లకు నియామక పత్రాలు అందజేత

తెహల్కా, హైదరాబాద్:

తెలంగాణ ప్రభుత్వం ఇంటర్నేషనల్ నర్సెస్ డే సందర్భంగా భారీ స్థాయిలో నర్సింగ్ నియామకాలు చేపట్టింది. రాష్ట్ర ఆరోగ్యశాఖలో ఎంపికైన 1919 మంది నర్సింగ్ ఆఫీసర్లకు రేపు (మంగళవారం) తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా నియామక పత్రాలను అందజేయనున్నారు. ఈ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో మంగళవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నారు. భారీసంఖ్యలో అభ్యర్థులు హాజరుకానుండటంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. నర్సులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, కూర్చునే సదుపాయం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆరోగ్యశాఖలో 1919 పోస్టుల భర్తీ.. రాష్ట్ర ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న 1919 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తోంది. వీరితో పాటు లేబర్ డిపార్ట్‌మెంట్‌లో మరో 257 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. ఈ నియామక ప్రక్రియను మెడికల్ అండ్ హెల్త్





సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు పారదర్శకంగా నియామక పత్రాలు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలో నర్సింగ్ రంగంలో భారీ స్థాయిలో ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరతను తగ్గించేందుకు ఈ నియామకాలు కీలకంగా మారనున్నాయి. కొత్తగా నియమితులయ్యే నర్సింగ్ ఆఫీసర్లు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఆస్పత్రులు, వైద్య కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు అందించనున్నారు. ఈ నియామకాలతో ప్రభుత్వ వైద్యసేవలు మరింత బలోపేతం అవుతాయని ఆరోగ్యశాఖ అధికారులు భావిస్తున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నర్సింగ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలను విస్తరించేందుకు కొత్తగా నియమితులయ్యే నర్సింగ్ ఆఫీసర్లు ఉపయోగపడనున్నారని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ నర్సెస్ డే సందర్భంగా ఈ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా మారింది. కరోనా కాలంలో నర్సులు అందించిన సేవలను ప్రభుత్వం గుర్తు చేసుకుంటూ, ఆరోగ్యరంగంలో వారి పాత్ర ఎంతో గొప్పదని పేర్కొంది. ప్రజారోగ్య పరిరక్షణలో నర్సులు ముందుండి సేవలందిస్తున్నారని, వారి సేవలను గౌరవించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. భారీ స్థాయిలో నర్సింగ్ పోస్టుల భర్తీతో ఎంపికైన అభ్యర్థుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. చాలాకాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న తమకు ఇది పెద్ద ఊరటనిచ్చిందని పలువురి నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఆరోగ్యరంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టడం వల్ల భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

# బండి సంజయ్ కుమారుడి అరెస్ట్‌కు డిమాండ్

-సిరిసిల్ల పోలీస్ స్టేషన్ ముందు బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ యువజన విభాగం నిరసన

తెహల్కా

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడిపై నమోదైన పోక్సో కేసులో తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిరిసిల్ల పోలీస్ స్టేషన్ ముందు బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీఐకి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, పోక్సో కేసు నమోదు అయి 48 గంటలు గడిచినా




ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. సాధారణ ప్రజలపై కేసులు నమోదైతే వెంటనే అరెస్టులు చేసే పోలీసులు, అధికారంలో ఉన్నవారి విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు.ఒక ఆడబిడ్డకు అన్యాయం జరిగితే భారత రాష్ట్ర సమితి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. “పేదోనికి ఒక న్యాయం.. అధికారంలో ఉన్నవారికి మరో న్యాయమా..?” అంటూ ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే బండి సంజయ్ కుమారుడిని అరెస్ట్ చేసి కేసుపై వేగంగా విచారణ జరపాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన నాయకులు కత్తెర వరుణ్, సుంకపాక మనోజ్, హరీష్, శీను, పవన్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు

manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,52,130 | 10gms |
| 22 kt | ₹ | 1,39,450 | 10gms |
| SILVER | ₹ | 2,85,000 | 1kg |


Contact: 6309 111299 | 99120 10888

## కార్పొరేట్ విద్యా సంస్థలల్లో ఫీజులను కట్టడి చేయాలి

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ...

-బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్

తెహల్కా




అడ్మిషన్ ప్రారంభం రోజే 60 శాతం ఫీజులు కట్టాలని కార్పొరేట్ పాఠశాలలు కాలేజీలు విద్యార్థులను మరియు వాళ్ళ తల్లిదండ్రులను వేధింపులకు గురి చేస్తున్నాయని వెంటనే వాటికి అడ్డుకట్ట వేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా వసూలు చేసే కార్పొరేట్ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని విద్యా వారోత్సవాల ప్రారంభం సందర్భంగా ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా కార్పొరేట్ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని ఇంటర్మీడియట్ గ్రూపులకే వేరు వేరు పేర్లు పెడుతూ స్టార్ గ్రూప్ అని 120 గ్రూప్, సూపర్ 60 అని, స్పార్క్ గ్రూప్ అని అడ్వాన్స్ గ్రూప్ అని వివిధ పేర్లతో మభ్యపెడుతు విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను అయోమయానికి గురిచేస్తున్నాయని అన్నారు.

## కామారం తండాలో మొదటి విడత జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ప్రారంభం



తెహల్కా

చిన్న శంకరంపేట మండలం కామారం తండాలో జననగన సర్వే సోమవారం ప్రారంభించారు. ప్రజలందరూ జననగరణ సర్వేకు సహకరించాలని సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ స్వర్ణలత, సూపర్వైజర్ కుషాల్,ఎన్యూమరేటర్స్ విజయ, విద్యాసాగర్, ఉపసర్పంచ్ విజయ, వార్డ్ మెంబర్స్, మోహన్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

-ఆయా శాఖల అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

తెహల్కా

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలపై వినతులను జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 94 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో సుస్థిర వ్యవసాయం కోసం సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించాలి

-సమతుల్య పోషకాల వినియోగంపై దృష్టి పెట్టాలి
-శాస్త్రవేత్తలు. కార్తీక్ ,మహేష్



తెహల్కా:
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం మెదక్ జిల్లా యెల్దుర్తి మండలం ఎదులపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డా. డి. కార్తిక్, డా. మహేష్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ఉత్తమ్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. డి. కార్తిక్, డా. మహేష్ మాట్లాడుతూ రైతులు పంటలలో సమతుల్య ఎరువుల వినియోగాన్ని పాటించాలని సూచించారు. విశ్వవిద్యాలయం సిఫారసు చేసిన విత్తన రకాలనే వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. అధికంగా యూరియా వినియోగించడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని, కాబట్టి సమతుల్య పోషకాల వినియోగంపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. పంటల వ్యవిధీకరణ ద్వారా రైతులు ఆదాయాన్ని పెంచుకోవచ్చని, ఒకే పంటపై ఆధారపడకుండా వివిధ రకాల పంటలను సాగు చేయాలని తెలిపారు. భవిష్యత్తులో సుస్థిర వ్యవసాయం కోసం సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మళ్లాల్సిన అవసరం ఉందని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు తమ పంటలకు సంబంధించిన సమస్యలను శాస్త్రవేత్తలకు వివరించి పలు సూచనలు, సలహాలు పొందారు. రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

## రైతుల సంక్షేమానికి కృషి చేస్తా



తెహల్కా:
రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని పీఏసీఎస్ చైర్మన్ అంబేకర్ సాయి రాం అన్నారు. ఇటీవలే నూతనంగా ముధోల్ పీఎసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. సోమవారం పీఎసి ఎస్ కార్యాలయంలో మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారె డ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. అలాగే సబ్సిడీపై వచ్చే పరికరాలు, ఎరువులు, తదితర పథకాల గురించి సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ సీఈవో భూమయ్య, అష్ట,బ్రాహ్మణగావ్ సర్పంచ్ లు రావుల లావణ్య శ్రీనివాస్,మౌనిక మహేందర్ రెడ్డి,నాయకులు మైసా జీ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లిలో రేపు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తెహల్కా:
బోయినపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రేపు ఉదయం 10 గంటలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీతో పాటు రైతు భీమా ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ డీసీసీ జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యం హాజరవుతారని పేర్కొన్నారు. సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తమ గ్రామాల నుంచి లబ్ధిదారులతో కలిసి తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## జిల్లాలోఫార్మర్ రిజిస్ట్రీలో 67.65 శాతం నమోదు పూర్తి





తెహల్కా:
జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం పురోగతిపై కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరం లో సమీక్ష నిర్వహించారు. రైతుల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో మొత్తం 3,12,939 పీపీబీలు ఉండగా, ఇప్పటివరకు 2,11,691 మంది రైతుల నమోదులు పూర్తయ్యాయని, దీంతో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం 67.65 శాతం పూర్తి అయినట్లు తెలిపారు. మిగిలిన రైతుల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి అర్హత రైతు వివరాలు నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నమోదు ప్రక్రియ నిర్వహించాలని, అవసరమైన సహాయం అందించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అనంతరం జూన్ 2 నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండాలి తహసీల్దార్లు, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేసి జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా పనులు నిరంతరం కొనసాగించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం, ఇతర సదుపాయాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఇంటి పనుల పురోగతిని క్రమం తప్పకుండా పరిశీలించి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. జూన్ 2 నాటికి అన్ని ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## అత్యాచారం కేసులో నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

-బీఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్

తెహల్కా:
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించి, మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్టే చేసి, అనంతరం సెక్షన్లు మార్చి కేసును బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. రెండేళ్లుగా బాధితురాలు వేధింపులు ఎదుర్కొంటు న్నప్పటికీ ఇప్పటివరకు నిందితుడిని అరెస్టు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులు ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి "ఎవరైనా నేరం చేస్తే, ప్రముఖుల కుటుంబ సభ్యులైనా కఠిన చర్యలు తీసుకుంటాం" అని చెప్పారని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు కేంద్రమంత్రి తనయుడి పేరు బయటకు రావడంతో ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. రైతుల పక్షాన కేటీఆర్ నిర్వహించిన సదస్సులో బీఆర్ఎస్ నాయకులపై వెంటనే నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టిన పోలీసులు, ఈ కేసులో మాత్రం నిందితుడిపై చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నిందితుడిని శిక్షించాలని చెబుతుంటే, తెలంగాణలో మాత్రం బీజేపీ నాయకులకు రక్షణ కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. బీజేపీ నాయకుల అరాచకాలకు రాష్ట్ర ప్రభుత్వం కవచంగా మారిందని మండిపడ్డారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, దశలవారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశం హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో నిర్వహించగా పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్ రావు, మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, సర్పంచులు దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్, మ్యాడగోని తిరుపతి, రామిడి సంపత్ రెడ్డి,బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యా వారోత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





తెహల్కా:
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల తొలి రోజు కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం పాల్వంచ మండలం భవానిపేట్ తాండా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న సమ్మర్ క్యాంప్ ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కేజీబీవీ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ, నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. విద్యార్థినులు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యా వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జయరాజ్ పాల్వంచ తాసిల్దార్ జనార్ధన్. డిఎల్పిఓ శ్రీనివాస్. ప్రిన్సిపల్ మహిషా. సుకన్య సంబంధిత శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

-జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్.

తెహల్కా:
జగిత్యాల జిల్లా కేంద్రంలో, పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు, ఉన్నత వర్గాలకు మాత్రమే అందుబాటులో ఉండే సమ్మర్ క్యాంప్ లు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించడం వల్ల బడుగు బలహీన వర్గాల పిల్లలకు ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని అన్నారు విద్యార్థులు అందరూ సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపులో ఏర్పాటు చేసిన అబాకస్, బాక్సింగ్, కాలిగ్రఫీ, ఆటలు, డాన్స్ తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ, ఎండాకాలం విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా సమ్మర్ క్యాంపు ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చంద్రకళ, మున్సిపల్ కమిషనర్, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, వార్డు కౌన్సిలర్ ప్రశాంత్ రావు, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ సుజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఆనందరావు,తపస్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# ప్రధాని మోదీ బంగారం కొనొద్దన్నారు.. అసలు కారణమిదే..




ఇంటర్నెట్ డెస్క్: భారతీయులకు బంగారం మీద ఎప్పటినుంచో మక్కువ ఉందనేది రహస్యమేమీ కాదు. పసిడి వినియోగదారులలో ప్రపంచంలోనే అతిపెద్ద దేశాల్లో ఒకటిగా ఉంది భారత్. అయితే.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా బంగారం ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటుతున్నాయి. ఈ ప్రతికూల ప్రభావాల నుంచి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు పసిడి కొనుగోళ్లను ఏడాదిపాటు తగ్గించాలని తన హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దీంతో పాటు అనవరసమైన విదేశీ ప్రయాణాలు తగ్గించాలనీ సూచించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ వినియోగంలోనూ జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. విదేశీ మారక నిల్వలను కాపాడుకోవడం, దిగుమతుల భారాన్ని తగ్గించడం కోసం ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు మోదీ. ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం వినియోగ దేశాల్లో భారత్ ఒకటి. దేశీయ అవసరాల్లో దాదాపు 90 శాతం వరకు బంగారం దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఏటా 700 నుంచి 800 టన్నుల వరకు పసిడిని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది భారత్. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరగడంతో ఈ వ్యయం మరింత పెరిగింది. 2025-26 ఆర్థిక ఏడాదిలో బంగారం దిగుమతుల విలువ రికార్డు స్థాయిలో 71.98 బిలియన్ డాలర్లకు చేరినట్లు నివేదికల ద్వారా స్పష్టమవుతోంది. ఇదే సమయంలో చమురు దిగుమతుల భారం కూడా పెరగడంతో దేశ వాణిజ్య లోటు మరింత విస్తరించింది. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం దిగుమతులు పెరగడం రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతోంది. విదేశీ మారక నిల్వలూ తగ్గే ప్రమాదం ఉంది. ఇటీవల ఫారెక్స్ నిల్వలు గణనీయంగా తగ్గాయని రిజర్వ్ బ్యాంక్ గణాంకాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు పెరగడం భారత్‌కు ఆందోళన కలిగిస్తోంది. దేశ అవసరాల్లో సుమారు 80-85 శాతం చమురు దిగుమతుల ద్వారానే రావడమే ఇందుకు ప్రధాన కారణం. ఇక.. ప్రధాని మోదీ వ్యాఖ్యల ప్రభావం నేటి స్టాక్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపింది. ప్రముఖ జ్యువెలరీ కంపెనీల షేర్లు భారీగా పడిపోయాయి. అయితే నిపుణులు దీర్ఘకాలంలో పసిడికి డిమాండ్ తగ్గదని చెబుతున్నారు. భారతీయులలో బంగారానికి పెట్టుబడి, పొదుపు, సంప్రదాయం పరంగా ప్రత్యేక స్థానం ఉందని విశ్లేషిస్తున్నారు. తాత్కాలికంగా కొనుగోళ్లు మందగించినా.. భవిష్యత్తులో మళ్లీ డిమాండ్ పెరిగే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు.

# సూచీలకు భారీ నష్టాలు.. సెన్సెక్స్ 1300 పాయింట్లు డౌన్.. కారణాలు ఇవే..




అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడం దేశీయ సూచీలకు ప్రతికూలంగా మారింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 4.3 శాతం పెరిగి 105 డాలర్లు చేరుకుంది. మరోవైపు శుక్రవారం విదేశీ మదుపర్లు రూ.4110 కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. విదేశీ మదుపర్ల నిధుల ఉపసంహరణ కొనసాగుతుండడం కూడా సూచీల నష్టాలకు కారణంగా మారింది పశ్చిమాసియలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని మోదీ తాజాగా పొదుపు చర్యల గురించి చేసిన వ్యాఖ్యలు కూడా సూచీలను కిందకు లాగాయి. అలాగే ఇరాన్-అమెరికా మధ్య తాజా శాంతి చర్చలు కూడా ఫలించకపోవడం ప్రతికూలంగా మారింది. మరోవైపు డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి (95.31) మరింతగా పతనమైంది. ఇన్ని ప్రతికూలతల నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి. గత సెషన్ ముగింపు (77,328)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 700 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. చివరకు సెన్సెక్స్ 1312 పాయింట్ల నష్టంతో 76,015 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 360 పాయింట్ల నష్టంతో 23,815 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీలో వోడాఫోన్ ఐడియా, టాటా కన్స్యూమర్ ప్రోడక్ట్, యూపీఎల్, లారస్ ల్యాబ్స్, టొరెంట్ ఫార్మా మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. కల్యాణ్ జువెల్లర్స్, ఏబీబీ ఇండియా, టైటాన్ కంపెనీ, స్విగ్గీ, సీమన్స్ మొదలైన షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 870 పాయింట్లు కోల్పోయింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 852 పాయింట్లు నష్టపోయింది.

# ఎక్కడైనా, ఎప్పుడైనా... రియల్ ఎస్టేట్ ను ప్రభావితం చేసే అంశాలు ఇవే!



భారతదేశంలో అనుభవజ్ఞులైన రియల్ ఎస్టేట్ ఇన్వెస్టర్లు "మార్కెట్‌ను పట్టించుకోకండి, మ్యాప్‌ను కొనండి" అనే సూత్రాన్ని పాటిస్తుంటారు. ప్రభుత్వాలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రకటించినప్పుడు ఈ సూత్రం మరింత ప్రాధాన్యత సంతరించుకుంటుంది. హైవేల పక్కన, పారిశ్రామిక ప్రాజెక్టులు, ఎయిర్ పోర్టుల పక్కన స్థలాలకు విపరీతమైన డిమాండ్ ఉండడమే ఈ సిద్ధాంతానికి నిదర్శనం. దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న ఎక్స్‌ప్రెస్‌వేలు, కొత్తగా వస్తున్న ఎయిర్‌పోర్టులు, మెట్రో నెట్‌వర్క్‌లు కేవలం ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరచడమే కాదు, రియల్ ఎస్టేట్ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేసున్నాయి. నగరాల సరిహద్దులను చెరిపేస్తూ, ఒకప్పుడు మారుమూలలుగా ఉన్న ప్రాంతాలను నేడు పెట్టుబడులకు స్వర్గధామాలుగా మారుస్తున్నాయి.

**మౌలిక వసతులతో రియల్ ఎస్టేట్ గమనం**

ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై భారీగా దృష్టి సారించింది. ఎకనామిక్ సర్వే 2025-26 ప్రకారం, 2014 నుంచి జాతీయ రహదారుల నెట్‌వర్క్ దాదాపు 60% విస్తరించింది. హై-స్పీడ్ కారిడార్ల పొడవు 100 కిలోమీటర్ల నుంచి 5,000 కిలోమీటర్లకు పెరిగింది. 2026-27 బడ్జెట్‌లోనూ మూలధన వ్యయాన్ని 11.5% పెంచి రూ.12.2 లక్షల కోట్లకు చేర్చారు. ఈ ప్రాజెక్టుల ప్రకటన వెలువడిన వెంటనే ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు ఒక్కసారిగా పెరుగుతాయి. ప్రాజెక్టు పనులు ఆలస్యమైతే ధరలు కొంత తగ్గుముఖం పడతాయి, కానీ ప్రాజెక్టు పూర్తయి, అందుబాటులోకి రాగానే ధరలు మళ్ళీ ఉవ్వెత్తున ఎగసిపడతాయి. ఇది రియల్ ఎస్టేట్‌లో ఒక సాధారణ చక్రం.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్.. టాప్‌లో ఇండియా




హైదరాబాద్: వన్డే వార్షిక ర్యాంకింగ్స్ జాబితాను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. భారత జట్టు 118 రేటింగ్ పాయింట్లతో మరోసారి తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. న్యూజిలాండ్ 113 పాయింట్లతో రెండో స్థానంలో ఉండగా.. 109 పాయింట్లతో ఆస్ట్రేలియా మూడో స్థానంలో కొనసాగుతోంది. ఈ క్రమంలో పాకిస్థాన్(98)ను వెనక్కి నెట్టింది. టాప్ 10 జట్ల జాబితాలో ఎలాంటి మార్పు లేదు. శ్రీలంక(96), అఫ్ఘానిస్థాన్(93), ఇంగ్లండ్(89), బంగ్లాదేశ్(84), వెస్టిండీస్(74) పాయింట్లతో ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఐర్లాండ్ 54 పాయింట్లతో 11వ స్థానానికి చేరి జింబాబ్వేను వెనక్కి నెట్టింది. జింబాబ్వే 53 పాయింట్లతో 12వ స్థానానికి పడిపోయింది. మరోవైపు అమెరికా 46 పాయింట్లతో 13వ స్థానానికి ఎగబాకి స్కాట్లాండ్‌ను అధిగమించింది. స్కాట్లాండ్ ప్రస్తుతం 44 పాయింట్లతో 14వ స్థానంలో ఉంది. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ జాబితాలోనూ టీమిండియానే అగ్రస్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. ఐసీసీ ప్రకటించిన నిబంధనల ప్రకారం 2027 మార్చి 31 నాటికి ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్ 8లో నిలిచే జట్లు నేరుగా వన్డే వరల్డ్ కప్ 2027కు అర్హత సాధిస్తాయి. ఆతిథ్య దేశాలైన సౌతాఫ్రికా, జింబాబ్వే ఇప్పటికే టోర్నీకి నేరుగా అర్హత పొందాయి. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా టాప్ 8లోనే కొనసాగితే 9వ స్థానంలో ఉన్న మరో జట్టుకు ప్రత్యక్ష అర్హత లభించే అవకాశం ఏర్పడనుంది. దీంతో ప్రస్తుతం 9వ స్థానం కోసం పోటీ ఆసక్తికరంగా మారింది.

# ఐపీఎల్ 2026: ఫ్రాంచైజీ ఓనర్లకు బీసీసీఐ హెచ్చరిక!




ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026 ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. లీగ్ స్టేజ్ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్ల తీరుపై బీసీసీఐ అసంతృప్తి వ్యక్తం చేసింది. బోర్డు జారీ చేసిన నిబంధనలను కొందరు జట్టు యజమానులు ఉల్లంఘిస్తున్నారని గుర్తించింది. ఇకపై రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఇటీవలే ఐపీఎల్ ఫ్రాంచైజీలకు ప్రత్యేక మార్గదర్శకాలు పంపించారు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో జట్టు యజమానులు ప్లేయింగ్ ఏరియాలోకి రావొద్దని, ప్లేయర్లు లేదా సపోర్ట్ స్టాఫ్‌తో ప్రత్యక్షంగా మాట్లాడకూడదని స్పష్టం చేశారు. అయితే కొందరు ఓనర్లు ఈ నిబంధనలను పట్టించుకోవడం లేదని బీసీసీఐ గుర్తించింది. 'ఐపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్లకు ఇప్పటికే వార్నింగ్ ఇచ్చాం. డగౌట్ సమీపంలో యజమానులు తిరుగుతూ కనిపించారు. మరికొందరు మొబైల్ ఫోన్లతో మైదానంలోకి వచ్చి ఫొటోలు కూడా తీశారు. వాటికి సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయి. పలుమార్లు హెచ్చరించినా వారి తీరులో మార్పు రాలేదు. అందుకే ఇదే రిపీట్ అయితే కఠిన చర్యలు తప్పవు' అని ఐపీఎల్‌కు సంబంధించిన అధికారి వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఐపీఎల్ 2026 సీజన్‌లో 'హనీ ట్రాప్' ప్రమాదాలపై కూడా బీసీసీఐ అన్ని ఫ్రాంచైజీలను అప్రమత్తం చేసింది. ఆటగాళ్లు లేదా అధికారులపై లైంగిక వేధింపుల వంటి ఆరోపణలు వచ్చే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. హై ప్రొఫైల్ క్రీడా వాతావరణాల్లో ఇలాంటి ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని, ప్రతి ఫ్రాంచైజీ అప్రమత్తంగా వ్యవహరించాలని దేవజిత్ సైకియా సూచించారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ, ఐపీఎల్ ఆపరేషన్స్ సభ్యులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు హోటల్ గదుల్లో తనిఖీలు నిర్వహిస్తుంటాయి. అనుమతి లేని వ్యక్తులు.. ఆటగాళ్ల గదుల్లోకి ప్రవేశించినట్లు తేలితే కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని బీసీసీఐ హెచ్చరించింది.

# ‘బ్యాచ్ మేట్స్’ (జియో హాట్ స్టార్) సిరీస్ రివ్యూ!




కాలేజ్ నేపథ్యంతో కూడిన కంటెంట్ తో గతంలో చాలానే సిరీస్ లు వచ్చాయి. అలాగే ఇప్పుడు మరో సిరీస్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సిరీస్ పేరే ‘బ్యాచ్ మేట్స్’. శ్రీహర్ష శెట్టి దర్శకత్వం వహించిన ఈ సిరీస్, ఏప్రిల్ 30వ తేదీ నుంచి ‘జియో హాట్ స్టార్’లో మొదలైంది. ముందుగా 4 ఎపిసోడ్స్ ను స్ట్రీమింగ్ కి తీసుకొచ్చారు. ప్రతి గురువారం కొత్త ఎపిసోడ్స్ వదులుతూ వెళుతున్నారు. ప్రస్తుతం 8 ఎపిసోడ్స్ అందుబాటులోకి వచ్చాయి. హైదరాబాద్ లోని ఒక ఇంజనీరింగ్ కాలేజ్ లో సిద్ధార్థ్ .. మహేశ్ .. సంహిత .. గోల్డీ కొత్తగా జాయిన్ అవుతారు. సిద్ధార్థ్ తల్లి మాలారెడ్డి (భావన) ఒక డాక్టర్. కెరియర్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండమని ఆమె సిద్ధార్థ్ కి పదే పదే చెబుతూ ఉంటుంది. ఇంట్లో ఒక  ఆత్మీయ పూర్వకమైన వాతావరణం లేకపోవడం, సిద్ధార్థ్ కి అసంతృప్తిని కలిగిస్తూ ఉంటుంది. కాలేజ్ లో స్నేహితుల కారణంగా అతను ఆ బాధను మరిచిపోతుంటాడు. కాలేజ్ లో సుహాస్ కి అంతా భయపడుతుంటారు. అతను సీనియర్ అని మాత్రమే కాదు, డీన్ కొడుకు కావడం మరో కారణం. కాలేజ్ లో రౌడీయిజం చెలాయిస్తూ అతను కాలక్షేపం చేస్తుంటాడు. సిద్ధార్ బ్యాచ్ కాలేజ్ లో చేరిన తొలి రోజులలోనే సుహాస్ తో గొడవ జరుగుతుంది. అప్పటి నుంచి అతను ఈ బ్యాచ్ ను టార్గెట్ చేస్తూ వేధిస్తుంటాడు. తన కారణంగా సంహిత .. గోల్డీ ఇబ్బంది పడుతుండటంతో, తమని వదిలేయమని సుహాస్ ను సిద్ధార్థ్ కోరతాడు. కాలేజ్ స్టాఫ్ రూమ్ లో .. ఫలానా ర్యాక్ లో ఉన్న ఒక కవర్ తీసుకొచ్చి తనకి ఇస్తే ఇక వాళ్ల జోలికి రానని సుహాస్ అంటాడు. తన బ్యాచ్ తో కలిసి ఒక రాత్రివేళ కాలేజ్ స్టాఫ్ రూమ్ లోకి వెళ్లిన సిద్ధార్థ్ ఆ కవర్ ను చేజిక్కించుకుంటాడు. ఆ కవర్లో మరునాడు జరగవలసిన ఎగ్జామ్ కి సంబంధించిన క్వశ్చన్ పేపర్స్ ఉంటాయి. ఆ తరువాత ఏం జరుగుతుంది? సిద్ధార్థ్ బ్యాచ్ ఎలాంటి పరిణామాలను ఫేస్ చేయవలసి వస్తుంది? అనేది మిగతా కథ. ఎక్కడెక్కడి నుంచో సిటీకి వచ్చి ఇంజనీరింగ్ కాలేజ్ లలో చేరేవాళ్లు ఉంటారు. రకరకాల ఫ్యామిలీ నేపథ్యాల నుంచి వచ్చిన స్టూడెంట్స్ పై ఆ ప్రభావం కనిపిస్తూ ఉంటుంది. చదువుకోవడం కోసం వచ్చిన స్టూడెంట్స్ కొందరైతే .. వాళ్లను చెడగొట్టడం కోసమే వచ్చినట్టుగా కనిపించేవారు మరికొందరు. ప్రేమ పేరుతో పెడతోవ పట్టేవారు కొందరైతే, అమాయకత్వం కారణంగా ఆవేదన చెందేవారు మరికొందరు. ఇక డబ్బు - అధికారం ఉన్నవారికి వత్తాసు పలికే యాజమాన్యం మరొకవైపు. ఇలా ఒక వైపున స్టూడెంట్స్ .. మరో వైపున యాజమాన్యం ధోరణి చుట్టూ అల్లుకున్న కథ ఇది. ఈ కథలో ఎక్కువ భాగం ఇంజనీరింగ్ కాలేజ్ చుట్టూ తిరుగుతుంది. మధ్యమధ్యలో ఆయా స్టూడెంట్స్ ఫ్యామిలీ నేపథ్యాలను టచ్ చేస్తూ వెళ్లారు. అటు ఇంటి దగ్గర గానీ .. ఇటు కాలేజ్ లో గాని ఒక సరైన వాతావరణం లేనప్పుడు స్టూడెంట్స్ ఎలాంటి అయోమయానికి లోనవుతారు? అనే విషయాన్ని ఆవిష్కరించడానికి తమవంతు ప్రయత్నం చేశారు. కాలేజ్ లలో సీనియర్స్ ధోరణి ఎలా ఉంటుంది? కొత్తగా వచ్చిన స్టూడెంట్స్ పట్ల వాళ్లు ఎలా ప్రవర్తిస్తారు? ర్యాగింగ్ కారణంగా స్టుడెంట్స్ ఎలాంటి ఇబ్బందులు పడుతుంటారు? అనే విషయాలను ప్రెజెంట్ చేసిన విధానం బాగుంది. అలాగే యాజమాన్యం ఎవరికో కొమ్ము కాయడానికి ప్రయత్నించడం వలన, మిగతా స్టూడెంట్స్ జీవితాలు ఎలా ‘బలి’ అవుతాయనే విషయాన్ని ఆవిష్కరించారు.  అయితే ఈ 8 ఎపిసోడ్స్ లోని కథవరకూ చూసుకుంటే, చాలా కాలంగా చూస్తూ వచ్చిన సన్నివేశాలే మళ్లీ మనకళ్ల ముందు కదులుతున్నట్టుగా అనిపిస్తుంది. లవ్ .. ఫ్రెండ్షిప్ కి సంబంధించిన సన్నివేశాలు కూడా చాలా నీరసంగా కొనసాగుతాయి. అలాగే కాలేజ్ రౌడీయిజం కూడా అంత ఎఫెక్టివ్ గా ఏమీ అనిపించదు. ఇక కామెడీ నవ్వించకపోగా కాస్త ఇబ్బంది పెడుతుందనే చెప్పాలి. 8 ఎపిసోడ్స్ మొత్తంగా చూసుకుంటే, చెప్పిన కథ చాలా తక్కువ. గతంలో చూసిన సన్నివేశాలని తిరగేసి మరగేసి సాగదీస్తూ వెళ్లారు. లవ్ .. కామెడీ .. ఫ్రెండ్షిప్ .. ఎమోషన్స్ ఏవీ కూడా కనెక్ట్ కాలేకపోయాయి. ఆర్టిస్టుల నటన కూడా అంతంత మాత్రంగానే అనిపిస్తుంది. ఆ పాత్రల ద్వారా ప్రేక్షకులను కథలోకి తీసుకుని వెళ్లలేకపోయారు. సంభాషణలు కూడా చాలా పేలవంగా అనిపిస్తాయి. కృతకంగా అనిపించే సన్నివేశాలు, ఆడియన్స్ ను కథలో భాగం కాకుండా చేస్తుంటాయి. కథ .. కథనం .. పాత్రలను డిజైన్ చేసే విధానంలో .. ఆ పాత్రల నుంచి అవుట్ పుట్ ను రాబట్టే విషయంలో మరింత కసరత్తు చేసి ఉంటే బాగుండేది.  ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ ఓ మాదిరిగా అనిపిస్తుంది. ఇంతవరకూ నడిచిన కథ అయితే రొటీన్. ఇక మిగిలిన ఎపిసోడ్స్ ఎలా ఉంటాయనేది చూడాలి.

# చిరంజీవి ‘విశ్వంభర’ రెండు పార్టులా?

# “నిజమా” అంటూ దర్శకుడి సెటైర్!



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న భారీ చిత్రం ‘విశ్వంభర’ పై సోషల్ మీడియాలో వస్తున్న ఓ కీలక ప్రచారానికి దర్శకుడు వశిష్ట తెరదించారు. ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయనున్నారంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. దీంతో ఈ సినిమా విడుదలపై నెలకొన్న ఓ ప్రధాన సందేహానికి తెరపడినట్లయింది. ‘విశ్వంభర’ రెండు భాగాలుగా రాబోతోందంటూ ఇటీవల ప్రచారం జోరుగా సాగింది. దీనిపై ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు దర్శకుడు వశిష్ట స్పందిస్తూ.. “ఓహో, నిజమేనా?” అని వ్యంగ్యంగా బదులిచ్చారు. ఆయన సమాధానంతో ఈ చిత్రం ఒకే భాగంగా ప్రేక్షకుల ముందుకు రానుందని తేలిపోయింది. వశిష్ట దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ సంస్థ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. సోషియో ఫాంటసీ కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన త్రిష కథానాయికగా నటిస్తున్నారు. సృష్టి, స్థితి, లయ అనే అంశాల చుట్టూ ఈ కథ సాగుతుందని సమాచారం. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి దీనికి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రంలో ఆషిక రంగనాథ్, రమ్య పసుపులేటి, ఇషా చావ్లా వంటి ఇతర తారలు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వాస్తవానికి ఈ సినిమాను ఎప్పుడో విడుదల చేయాలని భావించినా, చిత్రీకరణలో జాప్యం కారణంగా వాయిదా పడింది. ప్రస్తుతం సినిమా షూటింగ్ ఏ దశలో ఉందనే దానిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.


# ఇండస్ట్రీలో లింగ వివక్ష పై కృతి సనన్ సంచలన వ్యాఖ్యలు



భారతీయ చిత్ర పరిశ్రమలో దశాబ్దాలుగా కొనసాగుతున్న లింగ వివక్ష, పారితోషికాల అసమానతలపై బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. గ్లామర్ ప్రపంచం వెనుక ఉన్న చేదు నిజాలను ఆమె ఎంతో ధైర్యంగా బయటపెట్టారు. చలనచిత్ర నిర్మాణంలో బడ్జెట్ పరిమితులు వచ్చినప్పుడు, నిర్మాతలు మొట్టమొదట హీరోయిన్ల పారితోషికాలకే కోతలు విధిస్తున్నారని కృతి ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా బడ్జెట్‌లో సింహభాగం హీరోల రెమ్యూనరేషన్‌కే వెళుతున్నప్పటికీ, ఖర్చు తగ్గించాలనే ఆలోచన రాగానే కేవలం హీరోయిన్ల దగ్గరే ఎందుకు మొదలుపెడతారని ఆమె ప్రశ్నించారు. ఈ విషయంలో తాము ఎంతో పోరాటం చేయాల్సి వస్తోందని, నటీనటుల మధ్య ఈ స్థాయి వివక్ష చూపడం సరైనది కాదని ఆమె కుండబద్దలు కొట్టారు. కేవలం పారితోషికాల విషయంలోనే కాకుండా, షూటింగ్ సెట్స్‌లో కూడా హీరోయిన్లు ఎదుర్కొంటున్న చిన్నచూపు గురించి కృతి ప్రస్తావించారు. హీరో సెట్‌లోకి రాకముందే హీరోయిన్ రెడీగా ఉందా లేదా అని పదేపదే తనిఖీ చేస్తారని, హీరో వెయిట్ చేయకూడదనే ఉద్దేశంతోనే ఇలాంటి ఒత్తిడికి గురిచేస్తారని ఆమె పేర్కొన్నారు. నటీనటుల సమయానికి సమానమైన విలువ ఇవ్వకపోవడం చిత్ర పరిశ్రమలో ఉన్న లోతైన అసమానతలకు నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. సమర్థవంతమైన నటనను ప్రదర్శిస్తూ, సినిమాల విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, హీరోయిన్లను కేవలం అదనపు ఆకర్షణగా చూడటం మానేయాలని కృతి సనన్ విజ్ఞప్తి చేశారు. పారితోషికం, గౌరవం విషయంలో సమానత్వం ఉండాలని ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు, పరిశ్రమలోని ఇతర నటీమణుల నుంచి కూడా మద్దతు పొందుతున్నాయి.

# ‘పెద్ది’ ట్రైలర్ డేట్ ఫిక్స్..

## మెగా మేనియాకు తెరలేచింది!




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘పెద్ది’ సినిమా నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా ట్రైలర్‌ను మే 18న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేయడంతో సోషల్ మీడియాలో సందడి మొదలైంది. ‘ఉప్పెన’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాను జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఒక రోజు ముందుగా, అంటే జూన్ 3న ప్రీమియర్ షోలు కూడా ప్రదర్శించనున్నారు. విభిన్నమైన కథాంశంతో, భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా సినిమాగా ‘పెద్ది’ ప్రేక్షకుల ముందుకు రానుంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR,
EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO,  G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com